# D.El.Ed, Course - Teaching Practice Cum Internship
# D.El.Ed, ప్రథమ సంవత్సరం - Teaching Cum internship

**i) Pre - Practice in Teaching (బోధనాపూర్వ అభ్యసనం) :**

Institutional observation / School Experience Programme

లో భాగంగా వివిధ పాఠశాలలను సందర్శించినపుడు పరిశీలించవలసిన అనేక అంశాలతో పాటు, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ఛాత్రోపాధ్యాయులు తప్పనిసరిగా 1,2 తరగతుల ఉపాధ్యాయుల తెలుగు, గణిత విషయాల బోధనను పరిశీలించాలి. ఒక తరగతికి తెలుగు బోధనని పరిశీలిస్తే, మరొక తరగతికి గణితం బోధనను పరిశీలించాలి. అదే విధంగా 3,4,5 తరగతులలో ఒక తరగతి తెలుగు బోధనను పరిశీలిస్తే ఇంకో తరగతి గణితాన్ని తప్పనిసరిగా పరిశీలించాలి. ఈ పరిశీలనలు, తర్వాత చేపట్టబోయే Teaching cum Internship (బోధనాభ్యసం మరియు ఇంటర్న్షిప్) కి పునాదిగా ఉండటమే కాక తరగతి గది బోధనాభ్యసన ప్రక్రియలపై అవగాహన ఏర్పడటానికి తోడ్పడుతుంది.

**II. Demonstration lesson cum Teaching Communication Skills**

**(ప్రదర్శనాపాఠం మరియు బోధనావ్యక్తీకరణ నైపుణ్యాలు)**

తెలుగు, గణితం బోధనాపద్ధతులు బోధించే ఉపాధ్యాయ శిక్షకులు (టీచర్ ఎడుకేటర్స్) మొదటి విడతలో 1,2 తరగతులలో ఒక తరగతికి తెలుగు, గణితంలలో ప్రదర్శనా పాఠం యివ్వాలి. ఈ సందర్భంలో బోధనావ్యక్తీకరణ నైపుణ్యాలను ఉపాధ్యాయ విద్యార్థులలో పెంపొందేలా ప్రదర్శనాపాఠం చెప్పాలి.1,2 తరగతుల తెలుగు, గణితం Teaching Cum internship (బోధనాభ్యాసం మరియు ఇంటర్న్షిప్) కు ముందుగానే ఈ ప్రదర్శనా పాఠాలు పూర్తి కావాలి.

అదేవిధంగా కళ మరియు సాంస్కృతిక విద్యను బోధిస్తున్న ఉపాధ్యాయ అద్యాపకుడు, యోగా, వ్యాయామ మరియు ఆరోగ్యవిద్యను బోధిస్తున్న ఉపాధ్యాయ అద్యాపకుడు ఒక్కొక్క ప్రదర్శనా పాఠం (డి.ఎల్ ) ప్రాథమిక స్థాయి తరగతులలో ఏదో ఒక తరగతికి సంబంధించి యివ్వాలి.

అదే విధంగా రెండవ విడత 3,4,5 తరగతులలో తెలుగు, గణితం విషయాలలో 3,4,5 తరగతులలో ఏదో ఒక తరగతికి ప్రదర్శనా పాఠం(డి.ఎల్ )ఒక్కొక్క విషయంలో ఒక్కొక్కటి యివ్వాలి.

Demonstration lesson (ప్రదర్శనాపాఠం) యిచ్చేటపుడు బోధనావ్యక్తీకరణ నైపుణ్యాలు (Teaching Communication Skills) పై ఉపాధ్యాయ విద్యార్థులు కేంద్రీకరించేలా బోధన సాగాలి.

**III. సూక్ష్మ బోధన నైపుణ్యాలు : (Micro Teaching Skills) :** మొదటి సంవత్సరం ఉపాధ్యాయ విద్యార్థులు సూక్ష్మబోధనా నైపుణ్యాలలో 5 రకాల నైపుణ్యాలు అవగాహన చేసుకోవడానికి, ఉపయోగించడానికి శిక్షణ యివ్వబడతారు. ఈ నైపుణ్యాలు ఉపాధ్యాయ విద్యార్థులను నిర్మాణాత్మక తరగతి గది అభ్యసనలో (Constructive Learning Classroom) బోధన జరిపేందుకు కూడా ఉపయోగపడతాయి. ఇంకా జ్ఞాన నిర్మాణాత్మక బోధనలో ఉపయోగించే 5 అంశాల పాఠ్యబోధనా నమూనాకు ఉపయోగపడుతుంది. (5Es - Engage, Explore, Explain, Elaborate, Evaluation)

ఆ 5 రకాల సూక్ష్మ బోధనా నైపుణ్యాలు

1. పరిచయం (Introduction) 2. ఉద్దీపనా చరశీలత (Stimulus variation) 3. ఉదాహరణలతో వివరించటం (Illustrating with examples) 4. ప్రశ్నించడం Questioning 5. ముగింపు (Closure)

వీటిలో ఏదో ఒక నైపుణ్యానికి సంబంధించి ఉపాధ్యాయ శిక్షకుడు ముందుగా ఉపాధ్యాయ విద్యార్థులకు ప్రదర్శనాపాఠం (డి.ఎల్) యివ్వాలి.

**IV. Planning and Preparation for Teaching Practice :**

**(బోధనాభ్యాస ప్రణాళిక, తయారీ)**

బోధనాభ్యాస ప్రణాళిక, తయారీలో భాగంగా ముందుగా అభ్యసన వనరుల తయారీపై దృష్టి సారించాలి. ఉపాధ్యాయ శిక్షకులు యాంత్రికంగా పాఠ్యపథక సవరణపై ముఖ్యంగా దృష్టి ఉంచక అభ్యసన వనరులతయారీ, పాఠ్యపథక తయారీపై దృష్టి కేంద్రీకరించాలి.

ఉపాధ్యాయ విద్యార్థులకు, అభ్యసనవనరులు అంటే ఏమిటి ? ఏవి అభ్యసన వనరులు కావు ? ఏవి అభ్యసన వనరులు అవుతాయి ? ఎప్పుడు, ఎలా వాటిని వినియోగించాలి ? వంటి అంశాలపై ఉపాధ్యాయ శిక్షకుడు అవగాహన ఏర్పరచాలి.

ఉపాధ్యాయ శిక్షకుడు తెలుగు, గణితంలలో వార్షిక, యూనిట్, పీరియడ్ పాఠ్య పథక తయారీని వివరించి ఉపాధ్యాయ విద్యార్థులచే మాదిరి వార్షిక పథకం, మాదిరి యూనిట్ పథకం, మాదిరి పీరియడ్ పథకం తయారు చేయించాలి. వార్షిక, యూనిట్, పీరియడ్ పథకాలు జతపరచబడ్డాయి.

**5 "E'' Instructional Model :** నిర్మాణాత్మక తరగతి గది బోధనలో అనుసరించే అనేక పాఠ్య పథక ప్రణాళికలలో **'5' E** పాఠ్యపథక మాదిరి ప్రణాళిక ముఖ్యమైనది. దీనిలో **'5'** అంశాలుంటాయి. ప్రతి అంశం "E'' తో ప్రారంభమవుతుంది.

**1. Engage . 2 Explore 3. Explain 4. Elaborate 5. Evaluate**

**Engage:** ఏ కొత్త అంశమైనా లేదా ఏ అంశం కొనసాగింపుకైనా ఉపాధ్యాయుడు దానిని పరిచయం చేసేలా లేదా ఆ అంశం వైపు నిమగ్నమయ్యేలా చెయ్యాలి. ఈ ప్రక్రియలో ఉపాధ్యాయుడు అంతకముందే నేర్చు కొన్న దానికి, ప్రస్తుతం నేర్చుకోవలసిన దానికి అనుసంధానించటం ద్వారా అభ్యాసకులు మానసికంగా ఆ భావనను లేదా ప్రక్రియ లేదా నైపుణ్యం పొందటంలో నిమగ్నమవుతారు. అనగా పూర్వజ్ఞానాన్ని పరీక్షించే అంశానికి ఇక్కడ ప్రాధాన్యత ఇవ్వాలి.

**Explore :** ఈ సందర్భంలో అభ్యాసకులు తాము నేర్చుకోవలసిన అంశానికి సంబంధించి తగిన వాతావరణం కల్పన, సమాచార సేకరణ, వ్యవస్థీకరణ చేసే అవకాశాలు అన్వేషిస్తారు.

**Explain :** ఈ సందర్భంలో ఉపాధ్యాయుడు అభ్యాసకుల భావనల అవగాహన, ఆలోచనల ఆధారంగా నేర్చుకున్న అంశాలను అవగాహన చేసుకొని భావనలను, వివరించుటకు ప్రయత్నిస్తారు. అభ్యాసకులు కూడా అవగాహన చేసుకొన్న అంశాన్ని చక్కని వివరణలతో ముందుకు సాగుతారు.

**Elaborate :** కొన్ని అంశాలు అభ్యాసకులు అవగాహన చేసుకొన్న తర్వాత, అభ్యసన పరిధిని విస్తృత పరుచుకోవడానికి, తగిన సామర్థ్యాల అభివృద్ధి పరుచుకొనడానికి అవకాశం కల్పించాలి తరగతి గదిలో అభ్యాసకుని భావనల అవగాహన విస్తృతి పెరిగేలా, లోతైన అవగాహన కల్పించేలా ఉపాధ్యాయుని బోధనకొనసాగాలి. అవగాహన అయిన అంశాలను అన్వయింప జేయాలి.

**Evaluate:** అభ్యాసకులు తమంత తాము స్వీయ అవగాహన మదింపు చేసుకొంటారు మరియు ఉపాధ్యాయుడు విద్యార్థుల అవగాహనను మూల్యాంకనం చేస్తారు.

**V. Simulated teaching/ Micro Teaching: ( సిమ్యులేటెడ్ బోధన)** : 1 లేదా 2 తరగతికి చెందిన తెలుగు, గణిత విషయాలలో ఉపాధ్యాయ విద్యార్థుల సిమ్యులేటెడ్ బోధన చేయాలి. ఉపాధ్యాయ విద్యార్థులు చిన్న, చిన్న సమూహాలుగా ఏర్పడి ఆ చిన్న సమూహాన్ని 1 లేదా 2 తరగతి విద్యార్థులుగా భావించి వేరొక ఉపాధ్యాయ విద్యార్థి వారికి బోధన చేస్తాడు. పాఠశాల ఆధారిత బోధన **(School based teaching)** కు ఉపాధ్యాయ విద్యార్థులు వెళ్లేముందుగా సిమ్యులేటెడ్ బోధన చేపట్టడం ద్వారా పాఠశాల ఆధారిత బోధనకు పూర్తి స్థాయిలో సంసిద్ధులు కావచ్చు.

**VI. నిరంతర సమగ్ర మూల్యాంక అవగాహన :**

పాఠశాల ఆధారిత బోధన చేసిన తరువాత బోధన చేసిన అంశాలకు నిర్మాణాత్మక మరియు సంగ్రహణాత్మక పరీక్షలను నిర్వహించాలి మరియు విశ్లేషించాలి, ఫలితాలను నివేదించాలి కనుక ఉపాధ్యాయ శిక్షకుడు నిరంతర సమగ్ర మూల్యాంకననంకు సంబంధించి నిర్మాణాత్మక మదింపు, సంగ్రహణాత్మక మదింపు, గ్రేడింగ్ వంటి అన్ని అంశాలపై అవగాహన ఏర్పరచాలి.

**VII. Teaching Practice cum Internship (1st spell) :**

(బోధనాభ్యాసం మరియు ఇంటర్న్షిప్)

వివిధ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థులు మొదటి విడతగా 1,2 తరగతులు తెలుగు, గణితాలను బోధిస్తారు. ఇది 20 రోజులు కొనసాగుతుంది. ఈ 20 రోజులలో ప్రతి రోజూ ఒక తరగతికి తెలుగు మరొక తరగతికి గణితం ఒక్కో పీరియడ్ చొప్పున బోధిస్తారు. ఒకటి లేదా రెండు యూనిట్లు ఆయావిషయాలలో బోధిస్తారు. ఈ విడతలోనే కళ మరియు సాంస్కృతిక విద్య, యోగా, వ్యాయామ, ఆరోగ్య విద్యలో 2 పాఠాలు చొప్పున 1 లేదా 2 తరగతులకు బోధిస్తారు. తెలుగు, గణితంలను బోధించేటపుడు విద్యార్థుల నిర్మాణాత్మక మదింపుకై దానికి సంబంధించిన అంశాలలో అవసరమైన అంశాలు నమోదు చేసుకోవాలి. తెలుగు, గణితంలలో బోధించిన యూనిట్లలో సంగ్రహణాత్మక పరీక్షను నిర్వహించాలి. కార్యాచరణ పరిశోధనకు సంబంధించి రూపొందించిన ప్రణాళికకు అనుగుణంగా కార్యాచరణను చేపట్టాలి. ఇదే సందర్భంలో ఉపాధ్యాయ విద్యార్థులు తమ ప్రతివిషయ బోధనకు సంబంధించి స్వీయ ప్రతిస్పందన పత్రాన్ని పూరించుకోవాలి. అదే విధంగా సహచర ఐదుగురువిద్యార్థుల బోధనను పరిశీలించి ప్రతిస్పందన పత్రంలో నమోదు చేయాలి. ఇదే సందర్భంలో వివిధ పేపర్ (విషయాలు) కు సంబంధించి ప్రాజెక్టు వర్క్‌కు సంబంధించి సమాచారాన్ని సేకరించాలి.

నిర్మాణాత్మక మూల్యాంకనములో భాగంగా 1. పిల్లల భాగస్వామ్యం ప్రతిస్పందనలు 2. రాతపని 3. ప్రాజెక్టు పని 4. లఘు పరీక్ష(స్లిప్ టెస్ట్) ల ద్వారా పిల్లల ప్రగతిని నమోదు చేయాలి. సంగ్రహణాత్మక మూల్యాంకనములో భాగంగా విషయాల వారీగా, విద్యాప్రమాణాలు, (Academic Standards), ఆధారంగా, బ్లూప్రింట్ ఆధారంగా ప్రశ్నాపత్రాలు సిద్ధంచేసి, పిల్లల ప్రగతిని నమోదు చేయాలి.

| విషయం | బోధించాల్సిన పీరియడ్లు | కేటాయించిన మార్కులు | రిమార్కులు |
|---|---|---|---|
| తెలుగు (1,2 తరగతులు) | రోజుకి 1 చొప్పున 2 పీరియడ్లు | 40 మార్కులు | |
| గణితం ( 1,2 తరగతులు) | రోజుకి 1 చొప్పున 2 పీరియడ్లు | 40 మార్కులు | |
| కళావిద్య (1,2 తరగతులు) | 2 పీరియడ్లు | | |
| యోగావిద్య (1,2 తరగతులు) | 2 పీరియడ్లు | | |

**గమనిక:** కళావిద్య, యోగావిద్యకు కేటాయించిన మార్కులు మరియు తెలుగు, గణితం Reflective Journal Record మార్కులు 2వ విడత Teaching Cum Intenship తర్వాత యివ్వబడ్డాయి. CCE - Assessment మార్కులు కూడా 2వ విడత Teaching Cum Intenship తర్వాత యివ్వబడ్డాయి.

**VIII. బోధనపై ప్రతిస్పందన :** మొదటి విడత బోధనపూర్తి అయిన పిదప బోధనపై ఛాత్రోపాధ్యాయుల స్పందన, ఉపాధ్యాయ శిక్షకుల స్పందన, సహచరుల స్పందన, సిద్ధాంతాల ఆధారంగా, అభ్యాసకుల అవగాహనా అంశాలను దృష్టిలో ఉంచుకొని రివ్యూ జరగాలి.

## IX. Teaching Practice cum Internship (2 వ విడత )

**(బోధనాభ్యాసం మరియు ఇంటర్న్‌షిప్) :**

ఉపాధ్యాయ విద్యార్థులు రెండవ విడతగా వివిధ పాఠశాలలను సందర్శించి 3,4,5 తరగతులకు తెలుగు, గణితం అంశాలను బోధిస్తారు. ఇది కూడా 20రోజులు కొనసాగుతుంది. ఈ విడతలో కూడా 3,4,5 తరగతులలో ఒక తరగతికి తెలుగు, ఇంకొక తరగతికి గణితం తీసుకొని వరుసగా 1 లేదా2 యూనిట్లు బోధిస్తారు. ఈ విడతలోనే కళ మరియు సాంస్కృతిక విద్యను 3,4,5 తరగతులకు సంబంధించి 3 పీరియడ్లు : యోగా మరియు వ్యాయామ విద్యను 3,4,5 తరగతులకు సంబంధించి 3 పీరియడ్లు బోధించాలి. 3,4,5 తరగతుల తెలుగు, గణితం బోధిస్తున్న సందర్భంలోనే విద్యార్థుల వారీగా నిర్మాణాత్మక మదింపుకు చెందిన 4 అంశాలలో సంబంధించిన అంశాలలో నమోదుచేసుకోవాలి. అలాగే బోధించిన యూనిట్లపై సంగ్రహణాత్మక పరీక్షను నిర్వహించాలి. కార్యచరణ పరిశోధనకు సంబంధించి అవసరమైతే ఈ విడతలోను కొనసాగించాలి. ఉపాధ్యాయ విద్యార్థులు తాము బోధించిన ప్రతి పీరియడ్ (తెలుగు, గణితం) కు సంబంధించి స్వీయ ప్రతిస్పందన పత్రాలను పూరించుకోవాలి. సహచర 5 మంది విద్యార్థుల బోధనపై ప్రతిస్పందన పత్రాలలో నమోదు చేయాలి. ఇదే సందర్భంలో వివిధ విషయాలకు సంబంధించి ప్రాజెక్టు వర్క్ సమాచారం సేకరించుకోవాలి. అదేవిధంగా మొదటి, రెండు విడతలతో కలిపి తెలుగు, గణితంలలో 2 పీరియడ్లు ఐసిటి ఆధారంగా బోధించాలి.

| విషయం | బోధించాల్సిన పీరియడ్లు | కేటాయించిన మార్కులు | సందర్భము |
|---|---|---|---|
| తెలుగు (3,4,5) తెలుగు<br>తెలుగు (Reflective journal)<br>తెలుగుCCE Assessment | 1 పీరియడ్ చొప్పున 20 పీరియడ్లు<br>-<br>- | 40 మార్కులు<br>10 మార్కులు<br>15 మార్కులు | (మొదటి, రెండు విడతలు కలిపి)<br>( " " ) |
| గణితం (3,4,5)<br>గణితం Reflective journal<br>గణితంCCE Assessment | 1 పీరియడ్ చొప్పున 20 పీరియడ్లు<br>-<br>- | 40 మార్కులు<br>10 మార్కులు<br>15 మార్కులు | (మొదటి, రెండు విడతలు కలిపి)<br>( " " ) |
| కళావిద్య (3,4,5)<br>యోగ, వ్యాయామ విద్య (3,4,5) | 3 పీరియడ్ల మొత్తం<br>3 పీరియడ్ల మొత్తం | 15 మార్కులు<br>15 మార్కులు | ( " " )<br>( " " ) |

**D.El. Ed., (ద్వితీయ సంవత్సరం) Teaching Cum Internship**
**(బోధనాభ్యాసం మరియు ఇంటర్న్‌షిప్)** :

**I. 5 "E" Skills Teaching (5 "E" నైపుణ్యాల పెంపుదల) :**

ద్వితీయ సంవత్సరం ఉపాధ్యాయ విద్యార్థులు **5 "E"** నమూనాలో **5** నైపుణ్యాల పెంపుదలకు శిక్షణ ఇవ్వబడతారు మరియు అభ్యాసంచేస్తారు. ముందుగా ఒక నైపుణ్యాన్ని ఉపాధ్యాయ శిక్షకునిచే **D .L** ప్రదర్శనా పాఠం యివ్వబడుతుంది.

| 5 "E" s | **ప్రసార వ్యూహాలు** |
|---|---|
| **Engage** | ప్రశ్నించడం, చిన్న సమూహ ఏర్పాటు, Negotiating |
| **Explore** | అభ్యాసకుల అన్వేషణ దృక్పథాన్ని పెంపొందించుట చిన్న సమూహం ఏర్పాటు ఆలోచింపజేసేలా పశ్నించడం, Negotiating (సంప్రదింపులు) |
| **Explain** | వివరణ సౌకర్యం కల్పించుట, సందేహ నివృత్తి, Prompting, పర్యవేక్షణ విద్యార్థుల వివరణ, బహు/వివిధ విధాలుగా వ్యక్తీకరించడం. |
| **Elaborate** | తరగతి గది అభ్యసనను నిజ జీవిత సంఘటనలకు జతపరిచే సౌకర్యం కల్గించుట, వివిధ సందర్భాలలో అభ్యసనం, అభ్యసన విస్తరణ, అభ్యసన పొడిగింపు, అభ్యసన పునర్బలన |
| **Evaluate** | నిర్మాణాత్మక, సంగ్రహణాత్మక మూల్యాంకనం, విశ్లేషించుట, పోల్చుట, స్వీయ మూల్యాంకనం విద్యార్థులచే రూబ్రిక్స్ ఉపయోగం. |

**II.** ప్రదర్శనాపాఠాలు (**Demonstration Lessons**) :

రెండవ సంవత్సరం ఉపాధ్యాయ విద్యార్థులు మొదటి విడతలో 1,2 తరగతులు ఆంగ్లం బోధిస్తారు. కనుక ఉపాధ్యాయ అధ్యాపకుడు 1,2 తరగతులలో ఏదో ఒక తరగతి ఆంగ్ల ప్రదర్శన పాఠం యివ్వాలి. అదే విధంగా ఈ విడతలోనే 1,2 తరగతుల విద్యార్థులకు విలువలు మరియు జీవన నైపుణ్యాల విద్యపై **D .L** సంబంధిత ఉపాధ్యాయ శిక్షకుడు యివ్వాలి (1,2 తరగతులలో ఒక తరగతి)

అలాగే రెండవ విడతకు ముందుగా 3,4,5 తరగతులలో ఏదో ఒక తరగతికి ఆంగ్లంలో ప్రదర్శన పాఠం యివ్వాలి. ఇదే విడుతలో 3,4,5 తరగతులలో ఏదో ఒక తరగతికి పరిసరాల విజ్ఞానంలో ఉపాధ్యాయ అధ్యాపకుడు ప్రదర్శనా పాఠం యివ్వాలి. అలాగే పని విద్యలో ప్రదర్శనా పాఠం యివ్వాలి (3 నుంచి 5 తరగతులలో ఏదో ఒక తరగతికి) అలాగే యోగా, వ్యాయామ విద్యలో **D.L** యివ్వాలి ( 3 నుంచి 5 తరగతులలో ఒక తరగతికి )

మూడవ విడతకు ముందుగా 6,7,8 తరగతులలో ఏదో ఒక తరగతికి ఆంగ్లం / తెలుగు / గణితం / సైన్సు / సోషల్ ఐచ్ఛికాంశాలలో సంబంధిత ఉపాధ్యాయ శిక్షకుడు ఒకటి చొప్పున ప్రదర్శనాపాఠం యివ్వాలి.

**III. బోధనాభ్యాస ప్రణాళిక, తయారీ :** బోధనాభ్యాసన ప్రణాళిక, తయారీలో భాగంగా మొదటి సంవత్సరంలో విధంగానే అభ్యసనవనరులు (6,7,8 తరగతుల ఐచ్ఛికాంశాలు ; 1నుంచి 5 ఆంగ్లం ; 3,4,5 - పరిసరాల విజ్ఞానం) వార్షిక, యూనిట్, పీరియడ్ ప్రణాళిక తయారీ గురించి ఉపాధ్యాయ అధ్యాపకులు వివరించాలి. ఉపాధ్యాయ విద్యార్థులచే నమూనా ప్రణాళికలను తయారు చేయించాలి.

**IV. Teaching Practise cum Internship : (మొదటివిడత) ( బోధనాభ్యాసం మరియు ఇంటర్న్‌షిప్)**

ఈ మొదటి విడతలో ఉపాధ్యాయ విద్యార్థులు 1,2 తరగతుల ఆంగ్లంను బోధిస్తారు. ఇది 20 రోజులు కొనసాగుతుంది. ప్రతిరోజూ 1 పీరియడ్ చొప్పున 20 పీరియడ్లు ఆంగ్లం బోధించాలి. ఇదే విడతలో 1,2 తరగతులకు 2 పీరియడ్లు విలువల విద్యను బోధించాలి. యోగా, వ్యాయామ విద్య 1,2 తరగతులకు 2 పీరియడ్లు బోధించాలి. 1,2 తరగతుల ఆంగ్లం బోధించే ఉపాధ్యాయ విద్యార్థి ప్రతిపీరియడ్‌కు సంబంధించి స్వీయ ప్రతిస్పందనలు నమోదు చేసుకోవాలి. సహచర 5 గురు విద్యార్థుల బోధనను పరిశీలించి ప్రతిస్పందనలు నమోదు చేసుకోవాలి. ఇదే సందర్భంలో ప్రతి పిరియడ్ బోధనానంతరం విద్యార్థుల వారీగా నిర్మాణాత్మక మదింపులోని 4 అంశాలలో సంబంధింత అంశాలకు చెందిన మార్కులు నమోదు చేసుకోవాలి. బోధించిన యూనిట్లపై సంగ్రహణాత్మక పరీక్షను నిర్వహించాలి. కార్యచరణ పరిశోధనకు సంబంధించి ద్వితీయ సంవత్సరంలో చేపట్టవలసిన విధానం అనుసరించి కార్యాచరణ పరిశోధనను చేపట్టాలి. ఈ విడతలోనే వివిధ విషయాలకు సంబంధించి ప్రాజెక్టు వర్క్ సమాచారం సేకరించుకోవాలి.

| విషయం | బోధించాల్సిన పీరియడ్లు | కేటాయించిన మార్కులు | సందర్భము |
|---|---|---|---|
| ఆంగ్లం (1,2)<br>విలువల విద్య (1,2) | 1 పీరియడ్ చొప్పున 20 పీరియడ్లు<br>2 పీరియడ్లు | 40 మార్కులు | |
| **గమనిక :** | విలువల విద్య బోధనకు సంబంధించి మొదటి, మూడవ విడతలకు కలిపి మూడవ విడతలో, ఆంగ్లం Reflective journal కి సంబంధించి మొదటి, రెండవ విడతలు కలిపి రెండవ విడతలో ఆంగ్లం CCE Assessment కి సంబంధించిన మార్కులు మొదటి రెండవ విడతలకు రెండవ విడతలో సూచించడమైనది. | | |
| యోగా విద్య (1, 2) | 2 పీరియడ్లు | | |
| **గమనిక :** | యోగా విద్య బోధనకు మొదటి, రెండు విడతలకు కలిపి మార్కులు రెండవ విడతలో సూచించడమైనది. | | |

**V. బోధనపై ప్రతిస్పందన :** మొదటి సంవత్సరంలో ప్రతివిడత పూర్తి అయినపిదప బోధనపై ప్రతి స్పందనను వివిధ అంశాలలో పరిశీలించినట్లు గానే ఈసారి అనుసరించాలి.

**VI. బోధనాభ్యాసం మరియు ఇంటర్న్‌షిప్ ( రెండవ విడత ) :**

రెండవ విడతలో 3,4,5 తరగతులకు ఆంగ్లం, పరిసరాల విజ్ఞానాలను ఉపాధ్యాయ విద్యార్థులు బోధిస్తారు. ఇది 20 రోజులు కొనసాగుతుంది. ప్రతిరోజూ 1 పీరియడ్ ఆంగ్లం, 1 పీరియడ్ పరిసరాల విజ్ఞానంను బోధిస్తారు. 3,4,5 తరగతులలో ఏదో తరగతి ఎంచుకొని ఆంగ్లం, పరిసరాల విజ్ఞానంలను 1 లేదా 2 యూనిట్లు బోధిస్తారు. ప్రతిరోజూ CCE Assessment Record లో భాగంగా విద్యార్థుల వారీగా ప్రతీ పీరియడ్ బోధనానంతరం నిర్మాణాత్మక మదింపులోని 4 అంశాలలో సంబంధిత అంశాలు నమోదు చేసుకోవాలి . ఆంగ్లం, పరిసరాల విజ్ఞానంలలో 1 లేదా 2 యూనిట్లు పూర్తి చేసిన తరువాత సంగ్రహణాత్మక పరీక్షను నిర్వహించాలి. CCE Assessment Record లో భాగంగా ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం ప్రతి పిరియడ్ బోధనానంతరం స్వీయ ప్రతిస్పందనలు నమోదు చేయడమే కాకుండా సహచర ఉపాధ్యాయ విద్యార్థుల 5 గురు బోధనను పరిశీలించి నమోదు చేయాలి. పని విద్యలో భాగంగా 5 పీరియడ్లు 3,4,5 తరగతులకు బోధించాలి. అదే విధంగా 3,4,5 తరగతులకు యోగా, వ్యాయామ విద్యలో 3 పీరియడ్లు బోధించాలి. కార్యచరణ పరిశోధనను అవసరమైతే కొనసాగించాలి. ప్రాజెక్టు పనులకు సంబంధించిన సమాచారాన్ని సేకరిస్తారు. **I.C.T.** ని ఆధారంగా 2 పీరియడ్లు ఆంగ్లం, పరిసరాల విజ్ఞానం బోధించాలి.

| విషయం | బోధించాల్సిన పీరియడ్లు | కేటాయించిన మార్కులు | సందర్భము |
|---|---|---|---|
| ఆంగ్లం (3,4,5) తెలుగు | 1 పీరియడ్ చొప్పున 20 పీరియడ్లు | 40 మార్కులు | |
| ఆంగ్లం(Reflective journal) | - | 10 మార్కులు | (1,2 విడతలు కలిపి) |
| ఆంగ్లం CCE Assessment | - | 15 మార్కులు | (1,2 విడతలు కలిపి) |
| పరిసరాలవిజ్ఞానం (3,4,5) | 1 పీరియడ్ చొప్పున 20 పీరియడ్లు | 40 మార్కులు | |
| పరిసరాలవిజ్ఞానం Reflective journal | - | 10 మార్కులు | |
| పరిసరాలవిజ్ఞానం CCE Assessment | - | 15 మార్కులు | |
| యోగ, వ్యాయామ విద్య (3,4,5) | 3 పీరియడ్లు మొత్తం | 10 మార్కులు | (1,2 విడతలు కలిపి) |
| పని విద్య (3,4,5) | 3 పీరియడ్లు మొత్తం | 10 మార్కులు | |

**VII. బోధనపై ప్రతిస్పందన :** ఈ విడతలో పై విడతలో సూచించిన విధంగానే వివిధ అంశాలలో బోధనపై సమగ్రమైన సమీక్ష జరగాలి.

**VIII. బోధనాభ్యసం మరియు ఇంటర్న్‌షిప్ (మూడవ విడత) :**

3వ విడతలో 6,7,8 తరగతులకు తెలుగు / ఆంగ్లం / గణితం / సైన్సు / సోషల్ విషయాలలో ఐచ్ఛికాంశంగా తీసుకొని 20 రోజులు బోధిస్తారు. ప్రతి రోజూ ఉపాధ్యాయ విద్యార్థులు ఎంచుకొన్న ఐచ్ఛికాంశంలో ఒకటి చొప్పున 20 పీరియడ్లు బోధిస్తారు. ఈ సందర్భంలోనే ప్రతీ పిరియడ్ బోధించిన తరువాత స్వీయ ప్రతి స్పందనలు నమోదు చేసుకోవాలి. సహచర ఉపాధ్యాయ విద్యార్థులు ఐదుగురి బోధనను గమనించి నమోదు చేసుకోవాలి. ఐచ్ఛికాంశం CCE లో భాగంగా బోధించిన ప్రతీ పీరియడ్ కు సంబంధించి విద్యార్థుల వారీగా నిర్మాణాత్మక మదింపులో సంబంధిత అంశాల మార్కులుతో నమోదు చేసుకోవాలి.

ఈ విధంగా ఐచ్ఛికాంశంలో బోధించిన 1 లేదా 2 యూనిట్లపై సంగ్రహణాత్మక పరీక్షను నిర్వహించాలి. 6,7,8 తరగతులను సంబంధించి విలువల విద్యను 3 పీరియడ్లు బోధించాలి. కార్యాచరణ పరిశోధన అవసరమైతే కొనసాగించాలి. అదే విధంగా Project Workకు సంబంధించి సమాచారాన్ని సేకరించుకోవాలి.

| విషయం | బోధించాల్సిన పీరియడ్లు | కేటాయించిన మార్కులు | సందర్భము |
|---|---|---|---|
| ఐచ్ఛికాంశం (6,7,8) (తెలుగు) / ఆంగ్లం / గణితం / సైన్సు / సోషల్ ) | 1 పీరియడ్ చొప్పున 20 పీరియడ్లు | 40 మార్కులు | |
| ఐచ్ఛికాంశం Reflective journal Record | - | 10 మార్కులు | |
| ఐచ్ఛికాంశం CCE Record | - | 15 మార్కులు | |
| విలువల విద్య (6,7,8) | 3 పీరియడ్లు | 10 మార్కులు | ( మొదటి, మూడవ విడతలు కలిపి) |

**IX. బోధనపై ప్రతిస్పందన :** ప్రతి విడత అనంతరం కొనసాగించిన విధంగానే వివిధ అంశాలపై పరిపుష్టి తీసుకోవాలి.

**గమనిక :** ఉపదేశక ఉపాధ్యాయులు/ సహకార ఉపాధ్యాయ వ్యవస్థను (Mentor Teachers/Co-operative Teachers) ఏర్పాటు చేసి Teaching Practice Cum Internship చేపట్టేటపుడు వారిచే ఉపాధ్యాయ విద్యార్థుల బోధనను పరిశీలింపచేయాలి వారి ప్రతిస్పందనలు పరిశీలనా పత్రంలో నమోదు చేయించాలి.

**X. Different Assessment Procedures (విభిన్న మదింపు పద్దతులు)**

1. ఉపాధ్యాయ విద్యార్థుల బోధనాభ్యసం మరియు ఇంటర్న్‌షిప్‌లో బోధనను మదింపు చేయడానికి PREP - INDEX Tool ను ఉపయోగించవచ్చు. (వివరాలు Teaching Practice Cum Internship Manual లో వివరించి రూపొందిచబడుతుంది. - పరిమాణాత్మక మదింపు)
2. ఉపాధ్యాయ విద్యార్థుల బోధనాభ్యసం మరియు ఇంటర్న్‌షిప్‌లో బోధనను గుణాత్మక మదింపు చేయడానికి TP Cum Internship Quality Monitoring Format ఆధారంగా చేయవచ్చు (వివరాలు Teaching Practice Cum Internship Manuals లో వివరంగా రూపొందించబడుతుంది)